



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
సెప్టెంబర్ 28, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


## బీజేపీకి 8 ఏండ్లకు బుద్ధి వచ్చింది

### తెలంగాణ ఆత్మగౌరవ పతాక ఢిల్లీలో ఎగిరే రోజు దూరంలో లేదు

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, సెప్టెంబర్ 27 : తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పతాక ఢిల్లీలో ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సీఎం కేసీఆర్ కేంద్రం వైపు చూస్తున్నారనగా నే బతుకమ్మ ఇండియా గేట్ వద్ద వెలుగుతున్నదని చెప్పారు. రాష్ట్రం ఏర్పడ్డ ఎనిమిదేండ్లకు బీజేపీకి బుద్ధి వచ్చిందన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో టీఆర్ఎస్ మహి ళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. టీఆర్ఎస్‌తోనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, భాష, యాసకు గౌరవం దక్కిందని, తెలంగాణ తల్లిని సగౌరవంగా నిలబెట్టుకొన్నామన్నారు.

**విభజన కావాలా?**

రాష్ట్రం ఏర్పడిన ఎనిమిదేండ్లకు కేంద్రంలోని బీజేపీకి విమోచన గుర్తుకొచ్చిందని కవి త మండిపడ్డారు. తెలంగాణలో విమోచన ది నం నిర్వహించిన బీజేపీ.. గుజరాత్‌లో పటేల్ విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ అని పేరు పెట్టిందన్నారు. విభజన కావాలో ఐక్యత కావా లో తేల్చుకొనే సమయం వచ్చిందన్నారు.

**ఎట్టకేలకు ఢిల్లీలో వేడుకలు**

ఎట్టకేలకు బీజేపీ ప్రభుత్వానికి బతుకమ్మ వేడుక గుర్తొచ్చింది. ప్రపంచంలోని అనేకచోట్ల బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నా కేంద్రం ఎన్నడూ పట్టించుకోలేదు. ఏటా ఢిల్లీలో బతుకమ్మ వేడుకలు చేస్తున్నా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. తొలిసారిగా తెలంగాణ పండుగను కేంద్రం అధికారికంగా నిర్వహించడం గమనార్హం.

## సుప్రీంకోర్టు వాదనల ప్రత్యక్ష ప్రసారం

### రాజ్యాంగ ధర్మాసనం కార్యకలాపాల లైవ్.. చరిత్రలో తొలిసారి ప్రజలకు మరింత చేరువ

### తొలిరోజు 'శివసేన' పిటిషన్‌పై విచారణయూట్యూబ్ సహా ఇతర వేదికల్లో ప్రసారంప్రసారాలకు త్వరలోనే 'ప్రత్యేక వేదిక'




దేశ సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులు ఎక్కడ కూర్చుంటారు? న్యాయవాదులు ఏవిధంగా వాదనలు వినిపిస్తారు? అసలు సుప్రీం కోర్టు కార్యకలాపాలు ఎలా సాగుతాయి? ఇవన్నీ అత్యంత ఆసక్తికర విషయాలు. అయితే, ఆయా విషయాలు ఇప్పటి వరకు.. నేరుగా కోర్టుకు హాజరైన వారికి మాత్రమే పరిశీలించే వీలుంది. కానీ, తాజాగా మంగళవారం సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారంలో దేశ ప్రజలు వీక్షించే అవకాశం కల్పించారు. సర్వోన్నత న్యాయస్థానం చరిత్రలో కార్యకలాపాలను లైవ్ ప్రసారం చేయడం, అందునా తొలిసారి కావడం విశేషం. మంగళవారం మహారాష్ట్రకు చెందిన 'శివసేన వర్సెస్ శివసేన' పిటిషన్‌పై రాజ్యాంగ ధర్మాసనం చేపట్టిన విచారణను ప్రత్యక్ష ప్రసారం చేశారు. సుప్రీం కోర్టులో మూడు రాజ్యాంగ ధర్మాసనాలు ఉన్నాయి. వీటిలో న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రెండో రాజ్యాంగ ధర్మాసనం మహారాష్ట్ర రాజకీయాల్లో ఏర్పడిన వివాదానికి సంబంధించిన శివసేన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. సీఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేలు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను గత ఆగస్టులో న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది.



## 3రాజధానులు కాదు..

## 3రాష్ట్రాలు చేసుకోండి

### జగన్, షర్మిల, విజయసాయిరెడ్డి సీఎంలు అవ్వండి

మీ ఇంట్లో పంచాయితీకి తెలంగాణను బలిచేస్తారా?

ఏపీ సీఎంపై సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ధ్వజం

రాజశేఖరరెడ్డి బిడ్డ కదా అని ఆలోచిస్తున్నా.. ఇకపై విమర్శిస్తే షర్మిల గురించి బయటపెట్టాల్సి వస్తుందని హెచ్చరిక



### ఉద్ధవ్‌కు గట్టి ఎదురుదెబ్బ.. శివసేన పార్టీ ఎవరిదో ఈసీ గుర్తించొచ్చునన్న సుప్రీం!

శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రేకు మంగళవారం గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజమైన శివసేన ఎవరిదో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయించవచ్చునని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తనదే అసలైన శివసేన అని, పార్టీని, పార్టీ గుర్తును తనకు కేటాయించాలని ఎన్నికల సంఘం ముందు పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. మంగళవారం సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారంలో భాగంగా ఉద్ధవ్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి పారేసింది. బాల్‌ఠాక్రే స్థాపించిన శివసేనలో ఏక్‌నాథ్ షిండే సారథ్యంలో తిరుగుబాటు చేయడంతో జూన్‌లో మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం కుప్పకూలింది. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏక్‌నాథ్ షిండే ముందుకు వచ్చారు. జూన్ 30న మహారాష్ట్ర సీఎంగా ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.



### బద్దుల కృష్ణయ్య యాదవ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఉమ దేవి,జెడ్పీటీసి భానుమతి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బద్దుల కృష్ణయ్య యాదవ్ విగ్రహానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపి గుత్తా ఉమా ప్రేమచందర్ రెడ్డి, జడ్పీటిసి వీరమల్ల వెంకటేష్ భానుమతి విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య యాదవ్, బి.కే యాదవ్ ఫౌండేషన్ అధ్యక్షుడులు వడ్డేపల్లి రాములు సాగర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ, మండల బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి, వై యస్సార్ టిపి మండల పార్టీ అధ్యక్షుడు బైకని నరేందర్ యాదవ్,పాలకూర్ల సతీష్ గౌడ్,ఎడ్ల సత్తయ్య, జక్కల వెంకటేష్, కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199492224 50

# 3రాజధానులు కాదు.. 3రాష్ట్రాలు చేసుకోండి



ఏపీలో మూడు రాజధానుల పంచాయతీ నడుస్తోందని, జగన్ ఇంట్లో పంచాయతీల కోసం ఆంధ్రప్రదేశ్‌లో కొత్త గొడవలకు తెరతీయవద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి హితవు పలికారు. 'మూడు రాజధానుల అంశాన్ని పక్కనపెట్టి.. మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసేలా కేంద్రాన్ని ఒప్పించి తీసుకోండి. అమరావతికి జగన్, కర్నూలుకు షర్మిల, విశాఖకు విజయసాయిరెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టండి' అని ఎద్దేవా చేశారు. 'షర్మిల, జగన్‌ల మధ్య ఆస్తుల పంపకం గొడవలు ఉన్నట్లున్నాయి. ఇంట్లో పంచాయతీ తీర్చుకోలేక ఊరు మీద పడతానంటే ఎలా?' అని జగన్ కుటుంబాన్ని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఇక్కడి అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి.. మూడు రాజధానులుగా విభజించి ప్రాంతాలవారీ గొడవలు పెట్టడం తగదని జగన్‌కు హితవు పలికారు. వైఎస్ షర్మిలది పాదయాత్ర కాదని జగ్గారెడ్డి కొట్టి పారేశారు. కాళ్లూ చేతులూ పట్టుకున్నా షర్మిలను తెలంగాణ ప్రజలు నమ్మబోరరన్నారు. తెలంగాణలో ఆమె గెలవదని జోస్యం చెప్పారు. రాజకీయంగా ఎలా ముందుకు వెళ్లాలో బీజేపీకి అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో షర్మిల అనవరంగా న్యూసెన్సు చేస్తోందని అసహనం వ్యక్తం చేశారు. 'నాతో షర్మిలకు పంచాయతీ ఏమిటో అర్థం కావడం లేదు. అమ్మాయి కదా అని ఏమీ అనలేకపోతున్నాం. తమ నాయకుడు వైఎస్ రాజశేఖర రెడ్డి బిడ్డ కదా అని కూడా ఆలోచిస్తున్నాం. అర్జెంటుగా సీఎం అయిపోవాలన్నదే ఆమె తాపత్రయం. జగన్‌కు చెప్పి.. షర్మిలను సీఎం చేయాలని విజయమ్మకు సలహా ఇస్తున్నా' అని జగ్గారెడ్డి అన్నారు. కేటీఆర్‌కు తాను కోవర్టనని షర్మిలతో సహా తన పార్టీవాళ్లే బద్నాం చేయడం తనకు శాపమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను టీఆర్ఎసలో ఉన్నప్పుడే పులిలెక్క ఉన్నానని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

### మునిసిపల్ ఎన్నికల్లో తనను పోలీసులు అరెస్టు చేస్తే ..

ఆ సమయంలో మూడు మునిసిపాలిటీల్లో రిగ్గింగ్ చేసి టీఆర్ఎసను గెలిపించుకున్నానని చెప్పారు. తన దమ్ము చూసే వైఎస్ రాజశేఖర రెడ్డి కాంగ్రెసలోకి పిలిచాడన్నారు. వైఎసకు నచ్చినా షర్మిలకు మాత్రం తాను నచ్చలేదని, ఇది షర్మిల రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 'షర్మిల నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది. వైఎస్ గుణగణాలు షర్మిలకు రాలేదు. షర్మిలలా చిల్లర మాటలు వైఎస్ దగ్గర లేవు. నన్ను వ్యభిచారి అని షర్మిల అన్నారు.. అదే మాట నేను ఆమెను అంటే ఎలా ఉంటుంది. శీలం గురించి షర్మిల మాట్లాడితే ఎలా?' అని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏం తమాషాలు చేస్తున్నావా.. ఆడపిల్ల ఎలా మాట్లాడాలో అలా మాట్లాడాలి. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. నా గురించి మళ్లీ నోరుజారితే నీకు సంబంధించిన చాలా విషయాలు బయటపెట్టాల్సి వస్తుంది' అని హెచ్చరించారు. షర్మిల ముమ్మాటికీ బీజేపీ కోవర్టనని ఆరోపించారు. తాను ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వారధిగా ఉంటానని.. అన్ని మతాలకూ సమన్వయకర్తనని, షర్మిల మాదిరిగా బీజేపీకి ఏజెంట్‌ను కానని జగ్గారెడ్డి అన్నారు.



# 25 వేల కోట్లకు మునుగోడు ప్రజల నమ్మకాన్ని రాజగోపాల్ రెడ్డి అమ్ముకున్నారు

## పాల్వాయి స్రవంతి

చౌటుప్పల్ వార్త మిర్రర్: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పోటీ చేస్తే 97 వేల ఓట్లతో గెలిపిస్తే 25 కోట్ల రూపాయలకు మునుగోడు ప్రజల నమ్మకాన్ని అమ్ముకున్నారని మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అనంతరం ఇటీవల కాలంలో గ్రామంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాల్వాది యాదయ్య కుటుంబానికి 40 వేల రూపాయలు,గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పోలోజు విశ్వనాథ్ చారి కి 10 వేల రూపాయలు,అస్సోనిగూడెం లో అనారోగ్యంతో బాధపడుతున్న ఆకిటి అరుణ కు 20వేల రూపాయల,ఆర్థిక సహాయాన్ని పాల్వాయి స్రవంతి అందజేశారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ తన నాన్నగారు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఎప్పుడు ప్రచారం మొదలుపెట్టిన జై కేసారం గ్రామం నుండి మొదలుపెట్టేవారని. నేను కూడా జై కేసారం గ్రామం నుండి ప్రచారం మొదలుపెట్టానని అన్నారు. మునుగోడు ఆడపడుచు గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నాకు మహిళలు బ్రహ్మరథం పలుకుతున్నారన్నారు. మునుగోడు ప్రజలను,కాంగ్రెస్ పార్టీని,మోసం చేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి పార్టీలో చేరి మళ్ళీ మునుగోడు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రజలు ఒక్కసారి ఆలోచించి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్యాస్,డీజిల్,పెట్రోల్,వంట నూనె,రేట్లు పెంచడమే కాకుండా పసిపిల్లలకు తాపించే పాల ప్యాకెట్లకు కూడా జీఎస్టీ వేశారని మండిపడ్డారు.నరేంద్ర మోడీ పరిపాలనలో భారతదేశంలో పేద ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్,బిజెపి, పార్టీలు ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీకి ధన బలం లేకున్నా కానీ ప్రజాబలం ఉందన్నారు. ప్రజా బలం ముందు ధన బలం తలవంచక తప్పదన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ హాయామంలోనే గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పడ్డాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. అందరికీ అవకాశం ఇచ్చిన మునుగోడు ప్రజలు ఒక్కసారి మునుగోడు ఆడపడుచు గా నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ యమునా యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట సత్యనారాయణ,నాయకులు మాధగోని శేఖర్ గౌడ్,తాటి రవి,మైలారం సైదులు,బండమీది సైదులు,గంగాదేవి మల్లేష్,తాటి అమర్,గంగాదేవి జ్యోతి,తాటి సంధ్య అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వీరులారా.. విజయం మీదే

(మొదటి పేజీ తరువాయి)

వారు బస చేసిన కల్యాణ మండపం మార్మోగింది. రైతులు జైలుకెళ్లడానికి సిద్ధం, అంతే తప్ప పాదయాత్ర ఆపేదే లేదని జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. దమ్ముంటే పాదయాత్రను ఆపండంటూ తొడగొట్టి సవాలు విసిరారు. మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, జయమంగళ వెంకటరమణ, జనసేన ఏలూరు కన్వీనర్ రెడ్డి అప్పలనాయుడు ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.

### మేం చేసిన నేరమేంటి?

"నిలువెల్లా గాయాలతో కాలినడక చేయకలేకపోతున్నా. ఎవరి కోసం ఈ కష్టాలన్నీ? రాష్ట్రం కోసం కాదా, మంచి రాజధాని సాధించాలని కాదా? అయినా మాపై నిందలా? మేం చేసిన నేరమేంటి? నిండైన రాజధానిని కోరుకోవడమేనా? సొంత ఇళ్లు వదిలేసి రాష్ట్రమంతా కాలినడకన తిరగాల్సిన అవసరమేమిటి? అంటే రాజధాని కోసమే అంటూ ప్రజలే సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వం ఏం చేస్తోంది" అని రాజధాని ప్రాంతం అనంతవరానికి చెందిన మాధవరావు ప్రశ్నలు సంధించారు. "మేం చేస్తున్నది త్యాగం కాదా? భూములు ఇవ్వడం కూడా త్యాగం కాదా... మీ దృష్టిలో ఇంకేమిటో?" అంటూ సర్కారు తీరును వ్యంగంగా తిప్పికొట్టారు. పాదయాత్రకు ఒక్కరోజు విరామం దొరికినా.. తమ ఆలోచన, లక్ష్యమంతా రాజధాని చుట్టూనే తిరుగుతోందని మహిళా రైతులు తేల్చిచెప్పారు. కాస్తంత విరామం పాదయాత్రలో అలుపు సొలుపు లేకుండా కిలోమీటర్ల తరబడి ప్రయాణించిన వారంతా మంగళవారం ఏలూరులో కాస్తంత సేదతీరారు. విరామ సమయంలో వీరిలో ఉత్సాహం నింపేందుకు మాజీ ఎంపీ మాగంటి బాబు నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమరావతిని కీర్తిస్తూ, పాదయాత్రికులు పడుతున్న కష్టాలను కళాకారులు నృత్యాలతో కళ్లకు కట్టినట్లుగా అభినయించారు. మరికొందరు గీతాలను ఆలపించగా. పాదయాత్రికులు సైతం స్వరం కలిపారు. అమరావతి గొప్పతనాన్ని వివరిస్తూ సాగిన పాటకు రైతులు, మహిళలు పచ్చకండువాలను గాల్లో తిప్పుతూ "జై అమరావతి.. జైజై అమరావతి" అంటూ నినాదాలు చేశారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలు చేసి అలరించారు. మాగంటి బాబు సైతం కొంతసేపు స్టెప్‌లు వేశారు. ఈ సందర్భంగా పాదయాత్రికుల పాదాలకు ఆయన అభివాదం చేశారు. అమరావతిని ఏకైక రాజధానిగా ఉంచాలంటూ చిన్నారులు దుర్గమ్మను వేడుకుని పూజలు నిర్వహించారు. కాగా, కైకలూరుకు చెందిన అన్నే రాధాకృష్ణ రూ.2లక్షలు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రూ.1.05లక్షలు, డాక్టర్ గోపాలకృష్ణ రూ.55వేలు, కిట్టి పార్టీ సభ్యులు రూ.58వేలు, కమ్మవారి ఐక్యవేదిక రూ.55వేలు చొప్పున పాదయాత్రకు విరాళంగా అందజేశారు. అమరావతి సాధనే ఏకైక లక్ష్యంవారంతా అమరావతి రాజధాని ఏకైక లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్న రైతులు, రైతుకూలీలు, మహిళలు.... కంకర రోడ్లు, గుంతలపై కిలోమీటర్ల మేర నడవటంతో కాళ్లు వాచి, బొబ్బలెక్కడంతో పంటి బిగువున బాధను భరిస్తూ నొప్పుల ఉపశమనం కోసం మందులు రాసుకుంటున్నారు. రైతులు విరామం తీసుకుంటున్న క్రాంతి కళ్యాణ మండపంలో అడుగడుగునా ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. కుటుంబాలను వదిలి అమరావతి నుంచి పాదయాత్రగా నడుస్తున్న తమను గాయాలు ఇబ్బంది పెడుతున్నాయని తుళ్లూరు గ్రామానికి చెందిన కామినేని వనజాక్షి కన్నీంటి పర్యంతమయ్యారు. అయితే రాజధాని అమరావతి కోసం మానసికంగా, శారీరకంగా ఎన్ని గాయాలైనా వెన్నుచూపక ముందుకే సాగుతామన్నారు. అమరావతిని సాధించి తీరుతామని ఆ మహిళలంతా ముక్తకంఠంతో స్పష్టం చేశారు.

### ఒళ్లు బలిసి యాత్ర చేస్తున్నారు

అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర... రైతుల పాదయాత్ర కాదని, అది ఒళ్లు బలిసినవారు చేస్తున్న పాదయాత్ర అని మంత్రి అంబటి రాంబాబు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కృష్ణాజిల్లా కోడూరు మండలంలో నిర్వహించిన మూడోవిడత చేయూత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో రాజధాని కావాలనే వారిలో పేద రైతులు ఎవరు లేరన్నారు. యాత్ర చేసే వారంతా ఒళ్లు బలిసి చేస్తున్న వారేనని, వారంతా డబ్బున్న వారని అన్నారు. అమరావతి ప్రాంతంలో రాజధాని వస్తుందని ముందే తెలుసుకున్న కొందరు టీడీపీ పెద్దలు ఆ ప్రాంతంలో భూములు కొనుగోలు చేశారని, ఇప్పుడు వారి భూములకు విలువ తగ్గిపోతుందన్న భయంతో అమరావతి రైతుల పేరిట రాజకీయ యాత్ర చేస్తున్నారన్నారు. రాజధాని కావాలంటే గుడివాడ వెళ్లి తొడ కొడితేనో, మీసం మెలేస్తేనో రాదన్నారు.

# అంతరిక్షంలో అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)



సుదూర విశ్వంలో ఎక్కడో భారీ విస్ఫోటం జరుగుతుంది. భారీ గ్రహశకలం ఒకటి భూమి వైపు దూసుకువస్తుంది. అది భూమిని తాకితే మానవాళి అంతమవుతుందని తెలుసుకున్న సూపర్ హీరో.. భూగ్రహాన్ని కాపాడే బాధ్యతను తలకెత్తుకుంటాడు. ఆ గ్రహశకలాన్ని దారి మళ్లిస్తాడు. జీవకోటిని రక్షిస్తాడు. ఎన్నో హాలీవుడ్ సినిమాలకు ఇది కథాంశం. కానీ ఈ కథాంశం వాస్తవంగా జరిగితే.. భూమి వైపు దూసుకువచ్చే గ్రహశకలాన్ని మానవులు దారి మళ్లిస్తే.. కల నిజమైతే. అవును. చరిత్రలో మొట్టమొదటిసారిగా నాసా ఇలాంటి ప్రయోగాన్ని చేపట్టింది. భూమికి 90 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ గ్రహశకలాన్ని స్పేస్ క్రాఫ్ట్‌తో ఢీకొట్టింది. దాని దారి మళ్లించింది. ఆపరేషన్ సక్సెస్ అయిందని ప్రకటించింది. భవిష్యత్తులో ఏదైనా గ్రహశకలం భూమి వైపు వస్తుంటే దాని దారి మళ్లించడం సాధ్యమేనని భరోసా కల్పించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి ప్లానెటరీ డిఫెన్స్ టెక్నాలజీ(గ్రహ రక్షణ సాంకేతికత) ప్రయోగం ఇది.

### కొన్ని నెలల్లో స్పష్టత

గ్రహశకలాలను దారి మళ్లించే అవకాశాలపై పరిశోధనల్లో భాగంగా నాసా డార్ట్(డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్టు) స్పేస్‌క్రాఫ్టను 10 నెలల క్రితం అంతరిక్షంలోకి పంపింది. స్పేస్ క్రాఫ్ట్‌తో ఆస్టరాయిడ్‌ను ఢీకొట్టడం ద్వారా దాని దారి మళ్లించాలనేది నాసా ఉద్దేశ్యం. ప్రయోగం కోసం నాసా.. భూమికి 90 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న డైమార్ఫస్ అనే ఆస్టరాయిడ్‌ను ఎంచుకొంది. ఇది డీడైమోస్ అనే మరో పెద్ద గ్రహశకలం చుట్టూ తిరుగుతోంది. నాసా ప్రయోగించిన డార్ట్ భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుఝామున.. గంటకు 22,500 కిలోమీటర్ల వేగంతో డైమార్ఫసను ఢీకొట్టింది. ఈ చర్యతో డైమార్ఫస్ గమనంలో ఒక్క శాతం తేడా వచ్చినా ఆ ప్రభావం కాలక్రమంలో ఎంతో ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పారు. ప్రభావం ఎంత ఉంటుందనే దానిపై కొన్ని నెలల్లో స్పష్టత వస్తుందన్నారు. డైమార్ఫస్, డీడైమోస్ భూమికి చాలా దూరంలో ఉన్నాయి. వాటితో భూమికి ఎలాంటి ముప్పు లేదు. అందుకే శాస్త్రవేత్తలు వీటిని ప్రయోగానికి ఎంచుకున్నారు. ఈ ప్రయోగం కోసం నాసా రూ.2,650 కోట్లు ఖర్చు చేసింది.

### ఇది సినిమా కాదు..

నిజంఆస్టరాయిడ్‌ను ఢీకొట్టడానికి ముందు డార్ట్‌లో ఉన్న ప్రత్యేకమైన కెమెరా డైమార్ఫసను కొన్ని వారాల పాటు చిత్రీకరించింది. ఆస్టరాయిడ్‌ను ఢీకొట్టిన అనంతరం డార్ట్ ధ్వంసమైంది. డార్ట్‌తో పాటు పంపిన మరో ఉపగ్రహం లిసియాక్యూబ్ పంపిన ఫొటోల్లో గ్రహశకలం నుంచి వెలువడ్డ దుమ్ము స్పష్టంగా కనిపించింది. 'ఇది సినిమా కాదు. మనం ఆర్మగెడ్డన్ లాంటి సినిమాల్లో ఇలాంటి వాటిని చూశాం. కానీ ఇది నిజం' అని నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ ట్వీట్ చేశారు. 'డైనోసార్లకు స్పేస్ ప్రోగ్రాం తెలియదు. అందుకే అవి ఆస్టరాయిడ్ రాకను తెలుసుకోలేకపోయాయి. కానీ మనకు ఆస్టరాయిడ్లను దారి మళ్లించడమూ తెలుసు' అని నాసా సీనియర్ క్లైమేట్ అడ్వైజర్ కేథరిన్ కాల్విన్ వ్యాఖ్యానించారు. 6.6 కోట్ల సంవత్సరాల క్రితం భారీ ఆస్టరాయిడ్ వల్లే డైనోసార్లు అంతరించి పోయాయని శాస్త్రవేత్తలు భావిస్తున్న సంగతి తెలిసిందే.

### 2013 రష్యా మీదికి గ్రహశకలం

140 మీటర్లు, అంతకన్నా వెడల్పు ఉండే గ్రహశకలాలు భూమిని ఢీకొడితే ఒక రాష్ట్రం మొత్తం నాశనమయ్యే ప్రమాదం ఉందని ఖగోళ శాస్త్రవేత్తల అభిప్రాయం. 2013లో రష్యాలోని చెల్యాబిన్స్క్ నగరం మీదికి 20 మీటర్ల వెడల్పైన గ్రహశకలం దూసుకువచ్చింది. అదృష్టవశాత్తూ అది గాల్లోనే మండిపోయింది. అయితే, గ్రహశకలం మండిపోవడం వల్ల ఉత్పన్నమైన ప్రకంపనల కారణంగా నగరంలోని భవనాల అద్దాలు పగిలాయి.

# కేంద్రంపై టీఆర్ఎస్ భగ్గు

**బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడం సాధ్యం కాదంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన ప్రకటనపై టీఆర్ఎస్ భగ్గుమంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల కక్షగట్టిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధిని చూడలేక అక్కసుతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను, పనులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం మంత్రులు సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్‌కుమార్‌తోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.**

ఖమ్మంలో టీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కు పరిశ్రమను మంజూరు చేయలేమని, నిధులు ఇవ్వలేమని ప్రధాని మోదీ ముందే చెప్పి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో నిర్మించి ఉండేదని అన్నారు. విభజన చట్టంలోని అంశాలన్నింటినీ కేంద్రం మరిచిపోయిందని, న్యాయవాదుల ఆందోళన ఫలితంగా హైకోర్టు విభజన జరిగింది తప్ప.. మిగిలిన హామీలన్నీ అలాగే మిగిలిపోయాయన్నారు. ప్రధానికి దమ్ముంటే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వలేమని కిషన్‌రెడ్డితో కాకుండా తన నోటితో చెప్పాలన్నారు.

బయ్యారం ఉక్కులో నాణ్యత లేకుంటే గతంలో ప్రైవేటు వ్యక్తులు పరిశ్రమ పెట్టేందుకు ఎందుకు ముందుకు వస్తారని, అక్కడి ఉక్కును అక్రమంగా ఎందుకు తరలిస్తారని ప్రశ్నించారు. గతంలోనే ఎన్ఎండీసీ బయ్యారం ఉక్కును పరిశోధించి, ఇక్కడ నాణ్యమైన ఖనిజం ఉన్నట్లు చెప్పిందని గుర్తు చేశారు. ఉక్కు పరిశ్రమ సాధ్యం కాకపోతే కనీసం ఉక్కు దిమ్మెలు తయారు చేసే పరిశ్రమ అయినా పెట్టి ఉంటే ఈ ప్రాంత గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు లభించేవన్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ కొత్తగూడెంలో మాట్లాడుతూ.. తెలంగాణ పట్ల బీజేపీ వైఖరి మార్చుకోవాలని, లేదంటే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. కాగా, ఇల్లెందులో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. హరిప్రియ నిండు గర్భవతిగా ఉండి కూడా.. నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం గతంలో రెండుసార్లు ఆమె దీక్ష కూడా చేశారు.

### ఉత్సవ విగ్రహంలా కిషన్‌రెడ్డి..

తెలంగాణకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి ఉన్నా.. ఎటువంటి ప్రయోజనం లేదని, ఆయన ఉత్సవ విగ్రహంలా మారారని మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని కిషన్‌రెడ్డి అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇది ఆయన మాటనా? కేంద్ర ప్రభుత్వ వైఖరా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కిషన్‌రెడ్డి తీరు చూస్తుంటే.. ఆయన ఈ ప్రాంతంలోనే పుట్టారా? అనే సందేహం కలుగుతోందన్నారు. ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి తనకు తాను చేతకాని దద్దమ్మ అని నిరూపించుకున్నారని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆయన వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, జాతీయ స్థాయిలో సీఎం కేసీఆర్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం చూసి.. ఆ అక్కసుతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ సర్కిల్‌లో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు నిరసన ప్రదర్శన నిర్వహించారు. వినయభాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి మునుగోడుతో పాటు ఎక్కడ ఎన్నిక జరిగినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాగా, తెలంగాణకు ద్రోహం చేయడానికే కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి అయ్యారని బండా ప్రకాశ్ ఆరోపించారు..

### 'ఉక్కు' ఆశ..

అడియాసేనా? బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేయడంతో ఆరు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ ఆశలు అడియాసలైనట్లేనా అని ఏజెన్సీ ప్రాంత ప్రజలు అంటున్నారు. బయ్యారం మండలంలో అపార ముడి ఖనిజ నిక్షేపాలున్నట్లు మైనింగ్ అధికారులు నిర్ధారించారని గుర్తు చేస్తున్నారు. ఏటా 4లక్షల టన్నులు మైనింగ్ చేసినా 22ఏళ్లకు సరిపడా ఖనిజ నిల్వలున్నాయని, దేశంలో లభ్యమవుతున్న ముడి ఇనుప ఖనిజంలో 11శాతం నిల్వలు ఇక్కడున్నాయని పేర్కొంటున్నారు. ఇది 60శాతం నాణ్యత కలిగి ఉన్నట్లు అధికారులు చెప్పిన విషయాన్ని వివరిస్తున్నారు. అంతేగాక ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఉమ్మడి జిల్లాల పరిధిలో దాదాపు 100కోట్ల టన్నుల మేర ఇనుప ఖనిజ నిల్వలున్నట్లు వెల్లడించిందన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో ప్రభుత్వానికి ఆదాయంతోపాటు దాదాపు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని గుర్తు చేస్తున్నారు. అయినా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రం సర్వేలు, సమీక్షలతోనే ఏడేళ్లు నాన్చి.. చివరికి పరిశ్రమ సాధ్యం కాదనడమేంటని ప్రశ్నిస్తున్నారు.

### కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణకు ద్రోహం చేయడమే:

కూనంనేనిబయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేమంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలం గాణ కు ద్రోహం చేయడమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ, రాష్ట్ర విభజనలో పేర్కొన్న హామీలను సాధించే వరకు రాజ్‌భవన్, ఇతర కేంద్ర సంస్థల కార్యాలయాలను స్తంభింపజేస్తామని హెచ్చరించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి పురస్కరించుకుని నివాళులు అర్పించిన స్వేరో సర్కిల్ సొసైటీ చార్మినార్ జోన్ అధికార ప్రతినిధి ఎర్ర యాకన్న




వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : జగద్గిరిగుట్ట బస్ స్టాండ్ లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి పురస్కరించుకుని పల్లె దత్తాత్రేయ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్వేరో సర్కిల్ సొసైటీ చార్మినార్ జోన్ అధికార ప్రతినిధి ఎర్ర యాకన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర వీరన్న, తెరాస 126 డివిజన్ ఎస్.సి.సెల్ నాయకులు ఈదుల నరేష్, పుల్లూరి శివ, పోలేపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు



## బాల్ రాజ్, ఆజం ఖాన్ లకు సత్కారం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ సర్కిల్ : ఇటీవల టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రజా స్ఫూర్తి ఎడిటర్ బాల్ రాజ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన టుడే ఫ్రీడమ్ ఎడిటర్ ఆజం ఖాన్ లను చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే నేత విరాహత్ అలీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి ఏ రాజేష్, హెచ్ యు జె కార్యదర్శి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసిన నూతన బాచుపల్లి తహసీల్దార్ సురేందర్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను బాచుపల్లి మండల తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న ఎన్. సురేందర్ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండల తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న ఎన్. సురేందర్ ను ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి ముందుంటా మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: ఈరోజు మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తెరాస కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆపదంటే చాలు తక్షణమే స్పందిస్తున్న ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బర్ల అంజయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి అంజయ్య భార్య చెన్నమ్మకు 5000 ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పడకల్ సర్పంచ్ చెవిటి రమేష్,వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, మాదాయిపల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి, ఫుల్ సింగ్ తండా సర్పంచ్ లలిత రాజు నాయక్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, గౌస్, కడారి శ్రీకాంత్, శ్రీశైలం పడకల్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని లాస్ట్ బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర సాధనలో బాపూజీ కృషి మరువలేమన్నారు. స్థానికులు కలిసికట్టుగా ఉండి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, తెరాస నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రామ్ రెడ్డి, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, ఏర్వ శంకరయ్య, నాయకులు బేతి గోపాల్, జైహింద్, దత్తాత్రేయ, తెరాస కుటుంబ సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ సర్కిల్ : ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారెపల్లి మండల ఉసిరికాయపల్లి గ్రామంలోని కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకొని బైక్ ర్యాలీని మాజీ ఎంపీలు గరికపాటి మోహన్ రావ్, చాడ సురేష్ రెడ్డి లతో కలిసి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కారేపల్లి మండలంలోని ఉసిరికాయ పల్లి, నడుమూరు, సీతారాంపురం, చిన్న మాదెంపల్లి, మాణిక్యారం, గుడితండా, కొమ్ముగూడెం, విశ్వనాధ్ పల్లి, కమలాపురం లోని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించరు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ గారు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గారు, రాష్ట్ర నాయకులు పుల్లారావు యాదవ్ గారు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుంటా మేడ్చల్ మల్కాజ్గిరి తెరాస జిల్లా అధ్యక్షులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోట గడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డమీది బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు నాగేంద్ర చారి, దయాకర్ రెడ్డిలతో కలసి మంగళవారం మేడ్చల్ జిల్లా తెరాస జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దుండిగల్ లో జర్నలిస్టుల కోసం చదును చేసిన స్థలం విషయాలపై చర్చి ంచడం జరిగింది. అక్కడ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు ఇండ్లు కట్టుకునేలా స్థలం కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ కార్యదర్శులు సాయిబాబా,కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అనిల్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పవన్, జర్నలిస్ట్ కాలనీ కార్యనిర్వాక అధ్యక్షులు ముచ్చర్ల లాలయ్య పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణం కోసం రూ.5.00.000 ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో రామంతల గ్రామంలో ముత్యాలమ్మ గుడి కి 5 లక్షల రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం గ్రామాల అభివృద్ధే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్.సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం అమనగల్ మండల పరిధిలోని రాంనుంతల గ్రామ ప్రజాప్రతినిధులు. గ్రామస్థుల కోరిక మేరకు మంగళవారం రాఘవేందర్ రెడ్డి గారు సందర్శించారు ఈ మేరకు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బ్యాండ్ మేళాలతో ఆయనకు అపూర్వ ఘన స్వాగతం పలికారు అనంతరం.గ్రామ మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి రూ.5 లక్షలు,ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి హామీ ఇచ్చారు.అనంతరం గ్రామస్తులు ఆయనను.పూలమాలలు.శాలువాలతోఘనంగా సత్కరించారు విద్య.వైద్యం.ఉపాధి కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతామని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శ్రీరాములు, హుంల నాయక్,ఆనంద్ , మాజీ ఎంపిటిసి వల్లి పంతు నాయక్, మేడిగడ్డ తాండ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్,వార్డ్ మెంబర్. రవి, ఫౌండేషన్ సభ్యులు చైర్మన్ సోదరులు వరప్రసాద్ రెడ్డి గారు, సురేష్ రెడ్డి, సత్యం, ఉమామహేశ్వర్ ,చంద్రశేఖర్,భాస్కర్ మరియు తావుర్య, జగన్, రవి, శంకర్, నరేందర్, బన్సీ, గిరిధర్, బద్రి, దర్జీ, బిక్కు పాటు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

## మరో భూపోరాటానికి సీపీఐ సిద్ధం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ సర్కిల్ : కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కు సన్మానం అనంతరం గాజులరామరం సర్వే నెంబర్ 342లో సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఎర్రజండాలను పాతి భూపోరాటానికి కూనంనేని సాంబశివరావు గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు నిర్వహించి వేలాదిమందికి భూమీపంచిన చరిత్ర ఉందని అన్నారు.నేడు మండలంలో సర్వే నెంబర్ 342,329 లలో అనేక ఎకరాలను భూకబ్జాదారులు కబ్జా చేసి పేదలకు లక్షలకు అమ్ముతూ మోసం చేస్తూ ప్రభుత్వ భూమిని కబ్జాచేస్తున్నారని అన్నారు.గత 4 నెలల నుండి సీపీఐ ఆధ్వర్యంలో భూమికబ్జా గురించి పలు సార్లు అధికారులకు తెలియచేసినప్పటికి ఎలాంటి భూమిని కాపాడలేకపోయ్యారని అన్నారు. ఇప్పటికైనా భూమి కబ్జానుండి కాపాడకపోవడం వల్లే నేడు భూమిని కాపాడే భాగంలో భూమిపై ఎర్రజండాలను పాతమని అన్నారు. ఒకవేళ ఇలాగే కొనసాగితే పేదప్రజాలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బాలమల్లేశ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో అనేక ప్రాంతాల్లో బుపోరాటం నిర్వహించి పట్టాలు ఇప్పించిన చరిత సీపీఐ కి ఉందని ఇప్పుడు అదే ఒరవడి కొనసాగిస్తూ నేడు బుపోరాటం నిర్వహించి పేదలకు పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్టవసమితి సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకుడు ఏసురత్నం,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీ, శంకర్,స్వామి,కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి,హరినాథ్, కిషన్,శంకర్రావు, ఏఐసఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్,ఏఐవైఫ్ కార్యదర్శి ధర్మేంద్ర,జిల్లా నాయకులు నర్సయ్య, చంద్రమ్మ, రాము, దుర్గయ్య, సదనాధ్, సాయిలు, వెంకటేష్, రాములు, శ్రీను, చంద్రయ్య, హైమావతి, రాజేశ్వరి, పర్వేనసుల్తానా లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు .




## వాటర్ ప్లాంట్ వేయిస్తున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గోరుపల్లి గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ప్లాంట్ 1000 లీటర్ల వాటర్ ప్లాంట్ ను వేయిస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి హామీ మేరకు తలకొండపల్లి మండలంలోని గౌరిపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని గౌరీ తండాలో వెయ్యి లీటర్ల వాటర్ ప్లాంట్ అమర్చడం జరిగింది



## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి





## అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి : జిల్లా సాధనకు యాదవ సంఘం మద్దతు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా సాధనకై రిలే నిరాహార దీక్ష చేపట్టిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కి యాదవ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లాకు అన్ని అర్హతలు ఉన్నప్పటికి జిల్లాగా ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కనిపిస్తుందని, వ్యాపార పరంగానే కాక వ్యవసాయ రంగం, పరిశ్రమలు కలిగిన మిర్యాలగూడ ప్రాంతంను మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్నగర్ నియోజకవర్గాలను కలిపి జిల్లాగా ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేసే వరకు మిత్రులు చేసే ఉద్యమానికి యాదవ సంఘం నుంచి మా యొక్క మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సరణాల వెంకన్న యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు డిబిఆర్ యాదవ్, కెపి రాజు యాదవ్, చేగొండి మురళి యాదవ్, బీసం ప్రభు యాదవ్, ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్లబోయిన నాగరాజు, యాదవ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



## ఆమనగల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించిన కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో లిఆమనగల్ ఎంపీపీ అనిత విజయ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్,ఆమనగల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్,జనరల్ సెక్రెటరీ ఎనమల రమేష్ గారు, ఎంపీటీసీ దునాదుల కుమార్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,కౌన్సిలర్ సోనా జయరాం, రాధమ్మ వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్ గారు టిఆర్ఎస్ నాయకులు వస్పుల సాయిలు, పూసల భాస్కర్, చంద్రు నాయక్ శంకర్,జంగయ్య, శివ, లండన్ యాదయ్య గాజుల శీను, కోట కృష్ణయ్య, శివలింగం జంతుక కిరణ్, సతీష్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు



## వైఎస్సార్ తెలంగాణ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం నూతన కార్యవర్గం ఎన్నిక

సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ కడ్తాల్ : వైఎస్సార్ తెలంగాణ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు కల్వకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి అధ్వర్యంలో కడ్తాల్ మండల్ వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడిగా శేఖర్ నేతను మరియు ఉపాధ్యక్షులు గా రమేష్ నాయక్, నేతి మల్లేష్, మండల ప్రధానకార్యదర్శి గా యాదయ్య జయ రాములు, మండల కార్యదర్శి గా మోహన్ నాయక్ తిరుపతి నాయక్, కార్యవర్గ సభ్యులుగా పవన్ నాయక్. సిద్దిగారి జగన్ నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, గండికోట చంద్రశేఖర్, రొల్లు మణికిరణ్, గొర్ల వంశీకృష్ణ, వడ్డరాజు. తదితరులు పాల్గొన్నారు



## ఎస్ టి రిజర్వేషన్ల పెంపు జీవోను వెంటనే ప్రకటించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ :ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనుల జనాభా ప్రకారం 10% రిజర్వేషన్లు ఎస్టీలకు పెంచుతామని ప్రకటించి 11 రోజులు అవుతున్నా నేటికీ జీవోను విడుదల చేయకపోవడంతో ఎస్ టి లకు తీరని అన్యాయం జరుగుతుందని ట్రైబల్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు లావూరి క్రాంతి కుమార్ ,కార్యదర్శి సిపాయి నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వెంటనే ఎస్టీ రిజర్వేషన్ లు పెంచుతూ జీవో జీవోను అమలు చేస్తే విద్యా ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు న్యాయం జరుగుతుందని ఇటీవల ప్రకటించిన ఉద్యోగాల భర్తీలో ఎస్ టి లకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ,ఇంజనీరింగ్, వైద్య విద్యలో అడ్మిషన్లు జరుగుతున్నందున వీటిలో కూడా 10% సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ధ నావత్ ఉషా నాయక్, కృష్ణా నాయక్ , డేవిడ్ నాయక్, దశరథ నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచులకు ఆశ వర్కర్లకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లులో ఆశ వర్కర్లకు,ఆడపడుచులకు బతుకమ్మ చీరాలు మరియు కళ్యాణ లక్మి చెక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎంపీపీ అనిత విజయ్, జెడ్పీటీసీ అనురాధ పత్య నాయక్,మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్,ఎంపీటీసీలు కుమార్,సరిత పంతు,చుక్క నిరంజన్ గౌడ్, అమనగల్ మున్సిలిటీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, ఏ నుమల రమేష్, డైరెక్టర్ సుభాష్, కౌన్సిలర్లు సోనా జైరాం నాయక్, రాధమ్మ వెంకటయ్య, పరమేష్, ఆంజనేయులు, పరమెష్ గౌడ్, సాయిలు,పూసల భాస్కర్,రమేష్ నాయక్, యాదయ్య అధికారులు,ప్రజాప్రతినిధులు తదితులున్నారు

# దళితవాడలో ఇంటింటి ప్రచారంలో ఉట్కూరి సైదులు

## తెరాస అభ్యర్థి బారి మెజారిటీతో గెలుపు ఖాయం: ఉట్కూరు సైదులు



మునుగోడు .వార్త మిర్రర్ : టిఆర్ఎస్ పార్టీ దళిత వాడలో నిర్వహిస్తున్న వనభోజనాలకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని సూర్యాపేట మార్కెట్ డైరెక్టర్ ,మునుగోడు మండల పరిధిలోని రత్తిపల్లి గ్రామ ఎన్నికల ఇంఛార్జి ఉట్కూరి సైదులు గ్రామములో ఇంటింటికి తిరిగి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఉత్సాహంగా వున్నారని,తెరాసా గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమములో వడ్డేపల్లి సందీప్, శ్రావన్, సందీప్ రెడ్డి,వెంకన్న, లింగస్వామి,శంకర్, తెరాసా నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి

నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కార్యాలయం నందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు చైర్మన్ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం పరితపించిన నిఖార్సయిన తెలంగాణ వాది,తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని,రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భక్త మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో గుర్రం గుట్ట శ్రీ భక్త మార్కండేయ దేవస్థానం ఆమనగల్లు నందు కొండల్ లక్ష్మణ్ బాబూజీ గారి 107 జయంతి ఎంపీడీవో ఆఫీస్ అవరణంలో కొండా లక్ష్మణ్ బాబూజీ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చింది ఈ సందర్భంగా మండల పద్మశాలి ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవ ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5 సందర్భంగా ఆరోజు వీలుకానందన మార్కండేయ దేవాలయంలో సీఐ జాల ఉపేందర్ ముఖ్యఅతిథిగా. ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ దుర్గయ్య విశిష్ట అతిథిగా 45 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సన్మానంలో ముఖ్యఅతిథి సిఐ ఉపేందర్ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని ఉపాధ్యాయులు వారి వారి విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్తుకు మార్గదర్శకం చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం శ్రీ ఎంగలి బాలకృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి గాజుల సత్తి రాములు, యువజన సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి రవి ప్రధాన కార్యదర్శి ఉన్న వెంకటేష్ కోశాధికారి చెరుకు రవి మహిళ పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్ప%శీ% ఆ లివేలు, ప్రధాన కార్యదర్శి మేకం కవిత, కోశాధికారి బావండ్ల సరిత , మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల



శీను కోట పెద్ద శీను అప్పం శీను, బావండ్ల భాస్కర్, మస్నా యాదగిరి, బావండ్ల శంకర్, ఏంగలి రమేష్ , ఏంగలి రఘు, బావండ్ల రమేష్, మ్యకం విజయ లింగం , గుజ్జారి నర్సింహ , దాస రవి తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు నుంచి పడి కల్లు గీత కార్మికుడు కి గాయాలు



చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం లోని వట్టిమర్తి గ్రామం చెందిన కల్లు గీత కార్మికుడుకల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవ శాత్తూ కింద పడి తీవ్రంగా గాయపడిన బూరుగు సత్తయ్య కు తగిన ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో చికిత్స పొందుతున్న సత్తయ్య ఇంటికి వెళ్ళి పరమార్శించారు. తాటి చెట్టు మీద నుండి కింద పడి కాళ్ళు,చేతులు,చాతిలో దెబ్బలు తగిలిన సత్తయ్య కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం చిట్యాల మండల నాయకులు బూరుగు శీను,సత్తయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## 11 న సిఐటియు జిల్లా బహిరంగ సభ

### నారబోయిన శ్రీనివాస్

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ నందు నవంబర్ 11న చిట్యాల పట్టణ కేంద్రంలో . సిఐటియు జిల్లా జరిగే బహిరంగ సభలో .రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ కూలీల సంఘం కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు. నారబోయిన శ్రీనివాస్. కరపత్రాలు ఇస్తూ ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎలా మారయ్య కార్మికులు పాల్గొన్నారు

## రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లుమున్సిపాలిటీ విటాయిపల్లి గ్రామంలో తెరాస పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్,,తెరాస విటాయిపల్లి గ్రామ అధ్యక్షులు జాటావత్ శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ సాలయ్య,చంద్రు నాయక్,బన్నే శేఖర్,సతీష్, కిరణ్,



సుమన్ నాయక్, శివ,శ్రీ ఆదివాసీ,రాకేష్, కళ్యాణ్, బన్నే శివ,నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చేయకుండా అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా చారకొండ, ఆమనగల్, వెల్దండ మండాల లబ్ధిదారులు సీఎం సహాయ నిధి చెక్కులను వివిధ మండలాల ముఖ్య నాయకుల మధ్య అందుకున్నారు జూపల్లి జంగమ్మ 34,000 శెట్టిపల్లి గోవిందమ్మ 60,000 కుప్పగండ్ల రామస్వామి 15,000 మరియు రంగయ్య 27,000






## మృతురాలి కుటుంబానికి పరామర్శించి 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన అల్లే లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించినారు . ఈ విషయం తెలుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి.పరామర్శించి,10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బీమయ్య,ఉప సర్పంచ్ నర్సింహా, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ సుభాష్,నాయకులు రాజశేఖర్,శ్రీను, సాయి,సతీష్, కిరణ్,సుమన్ నాయక్,గిరి,పరుశురాములు,గణేష్,శ్రీ ఆదివాసీ,బన్నే శేఖర్,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## రాజపూర్ మండల పరిధిలోగల వివిధ గ్రామాలలో బతుకమ్మ చీరల పంపిణీ



వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల పరిధిలో ముదిరెడ్డిపల్లి, ఈదిగానీపల్లి, పరిధిలో మల్లెపల్లి, నాన్ చెరువు తండా మరియు రంగారెడ్డి గూడ గ్రామ పరిధిలో కల్లెపల్లి, గుండ్ల పోట్లపల్లి, సింగమ్మ గూడ తండా, బిబినాగర్ అగ్రరం పోట్లపల్లి గ్రామాలకు సంబంధించిన నూతన ఆసరా పెన్షన్లు, బతుకమ్మ చీరలు మరియు కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని గ్రామ ఆడప డుచులకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడ పిల్లలకు ఆ కళ్యాణ లక్ష్మి చెక్కు ఎంతో ఆసరాగా ఉందని అలాగే కొత్త ఆసరా పెన్షన్లు రావడం వల్ల వృద్ధులకు వికలాంగులకు ఆర్థికం గా కొద్దిగా వెసులుబాటు అవుతుందని ఆయన అన్నారు అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ పత్రాలను, కళ్యాణా లక్ష్మి చెక్కులు మరియు ఆడపడుచులకు బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతులమీదుగా అందచేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు మండల ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు



## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన బీర్ల ఐయిలయ్యకు ఘన సన్మానం: ఆలేరు పద్మశాలి సంఘం

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు పట్టణ కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ దగ్గర ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన టిపిసిసి నెంబర్ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి. బీర్ల ఐయిలయ్యకు సంఘం సభ్యులు మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పద్మశాలి యువజన సంఘం నాయకులు ఆలేరు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




## చిన్న కుమారుని ఆశీర్వదించిన నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : మైసిగండి ఎమ్మార్జీ గార్డెన్లోని తలకొండపల్లి మండల్ రంగారెడ్డి జిల్లా పాతకోట గ్రామపంచాయతీ చెందిన దస్రు నాయక్ కుమారుని జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు జీరియా నాయక్, శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ రమేష్ నాయక్, టీచర్ లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు



## బతుకమ్మ చీరల పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం సరికొండ గ్రామంలో కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ పండగ సందర్భంగా ప్రతి ఏటా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా చరికొండ గ్రామపంచాయతీలోని బోయిన్ గుట్ట తండాలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పాల్గొని చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల కోసం బతుకమ్మ పండుగ కనుక చీరలను పంపిణీ చేస్తుందని ప్రతి ఒక్కరూ ఆ చీరలను కట్టుకొని బతుకమ్మ ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ సర్పంచ్ భారతమ్మ నరసింహ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య బాలకృష్ణ జంగయ్య ఉప సర్పంచ్లు నరేష్ వినోద్ వెంకటేష్ వార్డు సభ్యులు చిన్నం జంగయ్య జంగయ్య శాంతి నాయకులు లింగం అంజి వెంకటయ్య బావోజి సోమ్లా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం నాగిళ్ళ గ్రామానికి చెందిన సురమళ్ల రాందాస్ తల్లి జంగమ్మ(58) నిన్న అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10000 పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు వీరి వెంట నాగిళ్ళ సర్పంచ్ రమేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుభాష్,నాయకులు సురమళ్ల చెన్నయ్య, డాక్టర్ వెంకటేష్, వడ్డేమోని యాదయ్య, భూపతి రెడ్డి,వార్డు సభ్యులు పులికంటి మహేష్, సురమళ్ల బుచ్చయ్య,రాజవర్ధన్ రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

## దుర్గామాత ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా విచ్చేసి యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 128 డివిజన్ పరిధిలోని, చింతల్లో, దుర్గామాత ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత మండపం వద్ద, ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, అందరూ ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉంటూ, శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల ను, నిర్వహించడం ఎంతో అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ్ కమిటీ సభ్యులు, చింతల్ బస్తీ వాసులు మరియు డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరుగుచున్న దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం నాడు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు బంగారు వర్ణం లో భక్తులకు దర్శనమిచ్చారు. కట్టె పొంగలి ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. బుధవారం 108 చీరలతో అమ్మవారికి అలంకరణ ఉంటుందని, గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిస్తారని ఉత్సవ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, సభ్యులు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్ట శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించినట్లు దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు.

# శాంతియుతంగా ఉన్న ప్రదేశంలో పర్యాటక అభివృద్ధి

### అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి




యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ కేంద్రంలో. ప్రపంచ పర్యాటక ఉత్సవాలు – 2022 (సాంస్కృతిక కార్యక్రమాలు ) : సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురస్కరించుకుని ప్రపంచ పర్యాటక ఉత్సవాలలో భాగంగా హెరిటేజ్ ర్యాలీని అడిషనల్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా , దీపక్ తివారి , వెంకట్ రెడ్డి, ఏసిపి భువనగిరి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అమరెందర్ , గ్రంధాలయ ఛైర్మన్ జడలు అమరెందర్ గతో ప్రారంభించరు, ర్యాలీని స్థానిక వినాయక చౌరస్తా నుండి భువనగిరి ఫోర్ట్ వరకు బ్యాండ్, డప్పు కళాకారులతో, కొలటలతో, బోనాలు మరియు ఎన్ సి సి, జూనియర్ కళాశాల విద్యార్థులతో చేయడం జరిగినది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా లో ఉన్న అనాధ పిల్లలకు హెరిటేజ్ టూర్ ను రాచకొండ కోటకు (నారాయణపురం మండలం )కు జెండా ఊపి ప్రారంభించరు, స్థానిక భువనగిరి ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలును శ్రీ దీపక్ తివారి, ఐ.ఏ.యస్., జిల్లా అడిషనల్ (ఎల్ బి), కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ రోజు కార్యక్రమముకు సంబంధించి తీసిన ఫోటోలు జిల్లా వెబ్ సైట్ లో పెట్టాలని కోరినారు. భువనగిరి ఖిల్లా తో పాటు జిల్లాలో ఉన్న వివిధ ప్రాచుర్యం లోకి రానటువంటి పర్యాటక ప్రాంతాలను కూడా ఎప్పటికప్పుడు ఫోటోలు తీస్తూ, వాటిని ప్రచారం లోకి తీసుకురావాలని చెప్పారు. ఇక్కడకి హాజరైనటువంటి బాల బాలికలకు ప్రత్యేక అభినంధనలు తెలియజేశారు. వెంకట్ రెడ్డి, ఏ సి పి భువనగిరి మాట్లాడుతూ శాంతి యుతంగా ఉన్న ప్రదేశంలో పర్యాటకం అభివృద్ది చెందుతుంది అని తెలియజేశారు. జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ది చేయాల్సిన అవసరం ఉందని, ధీనికి స్థానిక ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలియజేసినారు. కే ధనంజనేయులు, జిల్లా పర్యాటక శాఖాధికారి మాట్లాడుతూ, ఈ రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భరతనాట్యం, కూచిపూడి, పేరిణి నాట్యాలు, జానపద నృత్యాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ది చేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెంచడం, తద్వారా ఆదాయాన్ని కూడా పొందవచ్చని, అదేవిధంగా జిల్లాలోని యువతీ యువకులకు , ప్రజలకు ప్రత్యక్ష పరోక్షముగా ఉపాధి ని కూడా పొందవచ్చని తెలియజేశారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించినప్పుడు ఆనందం కలుగుతుందని , మానసిక ఉల్లాసం మరియు విజ్ఞానాన్ని కూడా పొందవచ్చని తెలియజేశారు. ప్రపంచ పర్యాటక ఉత్సవాలల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో శ్రీ దీపక్ తివారీ, ఐ.ఏ.ఎస్., అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఏసిపి భువనగిరి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అమరెందర్ , గ్రంధాలయ ఛైర్మన్ జడలు అమరెందర్ గారు, బుజ్జి అసిస్టెంట్ డైరెక్టర్ పురావాస్తుశాఖ బాలాజీ, వెంకట్ రెడ్డి, వినోద్ , పురప్రముఖులు,యువకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దామచర్ల మండలంలో రసాయన పరిశ్రమను నెలకొల్ప వద్దు: కాంగ్రెస్ పార్టీ



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామం లో సోడియం క్రోమ్మైట్ రసాయనిక పరిశ్రమ అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వాడపల్లి గ్రామంలోని కృష్ణా గోదావరి పవర్ ప్లాంట్ లో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్లాంట్ లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఇటువంటి పరిశ్రమను దామరచర్ల లో ఏర్పాటు చేస్తే చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు నీరు, గాలి, వాతావరణం కలుషితమై మూగజీవాలకు, మనుషులకు అనారోగ్య సమస్యలు ఏర్పడటంతో ఆ ప్రాంత ప్రజలు అనేక పోరాటాలు చేసి పరిశ్రమను మూసి వేశారని అన్నారు. ఇటువంటి పరిశ్రమను స్థాపించడానికి ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ , కొమ్ము శీను, వీరయ్య, బత్తుల శ్రీను, దుర్గారావు, చెన్నయ్య, పోదిలి శ్రీను, దుర్గాప్రసాద్, ఆనంద్, శివ చరణ్, వెంకన్న, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశ సాధనకు పాటుపడాలి పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య



వార్త మిర్రర్ జవహర్ నగర్ : కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ లోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో తొలి తరం వ్యక్తిగా కొండ లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు సంచు సిద్ధిరాములు, రేగొండ ముకుంద, సన్నపురి శివరాములు, మార్కండేయ, నర్సింలు, శ్రీనివాస్, ఆర్ సురేష్, రాజు, కౌకుంట్ల సత్యనారాయణ, కోమటి శాలి కృష్ణ, బొమ్మ రమేష్ మురళి, కమలాకర్, ఉదయ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



పరకాల : వార్త మిర్రర్ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో . చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం, తెరాస పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను అధ్వర్యంలో, మంగళవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మడికొండ శీను మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితకాలం అంతయు స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, గొప్ప నాయకుడు, నిబద్దత కలిగిన రాజకీయ వేత్త, తెరాస పార్టీ కోసం తన ఇంటినే ఆఫీసు కోసం ఇచ్చిన మహనీయుడు, ఆనాటి ప్రభుత్వాలు తనపై ఎన్ని కేసులు పెట్టినాకూడా ఏమాత్రం భయపడలేదు. పద్మశాలి సామాజిక వర్గంలో పుట్టి మహాత్మా గాంధీ తర్వాత బాపూజీగా పిలిపించుకుని జాతీయస్థాయిలో ఏనలేని కీర్తిని సొంతం చేసుకున్నారు. స్వతంత్ర ఉద్యమం నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటం తెలంగాణ తొలి మలి దశ ఉద్యమంల్లో అలుపెరుగని పోరాట వీరుడు కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాలు ఊపిరిగా పదవులను ఆస్తులను తృణప్రాయంగా వదులుకొని జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు సహకార రంగాల ప్రతిష్టతకు కృషి చేశారన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడమే కాకుండా తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ గత తెలంగాణ ఉద్యమంలో ఎంతో మందికి పూర్తిగా నిలిచారు. హైదరాబాదులో అఖిలభారత పద్మశాలి సంఘం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని మడికొండ శీను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కి, మంత్రులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస మునిసిపల్ ఛైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, జిల్లా గ్రంథాలను సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ , ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, సమన్వయ కమిటీ దగ్గు విజ్జన, పావిశెట్టి వెంకన్న, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఏక్ రాజు, నల్లాల జ్యోతి అనిల్, అడప రాము, పసుల లావణ్య రమేష్, శనగరపు రజిని నవీన్, మార్కా ఉమాదేవి రఘుపతి, తెరాస పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీశైలం గౌడ్ , తెరాస పట్టణం మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, పంచగిరి శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, మొలుగూరి శ్రీనివాస్, నక్క చిరంజీవి, ఇంగిలి వీరేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కొరకు టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోతుగంటి రాములు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మంద జగన్నాథం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రములో ప్రభుత్వం డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున డిగ్రీ కళాశాల మంజూరు చేసి పేద మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఆర్మీ వెంకటేష్ , వంశీ , టి ఎస్ ఎస్ ఓ అమనగల్ కార్యదర్శి శివ నాయక్ , రవీంద్రనాథ్ , కుమార్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి : మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : నేటి యువత దేశభక్తి భావాలను పెంపొందించుకొని.. చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ యువకులకు పిలుపునిచ్చారు. ఈనెల 21 నుంచి 27 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు.. భూపాలపల్లి డి.ఎస్.పి, చిట్యాల సీఐల పర్యవేక్షణలో మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ నేతృత్వంలో మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పోలీస్ దోస్త్ అనే కార్యక్రమం ద్వారా సోమవారం, మంగళవారం యువతకు నిర్వహించిన వాలీబాల్ క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి ఎస్సై జాడీ శ్రీధర్ మంగళవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ..నేటి పౌరులే నేటి భారతదేశ సంపదని.. దేశ ఔన్నత్యాన్ని, ప్రతిష్టతను పెంచేందుకు యువత సన్మార్గం వైపు పయనించాలే కానీ..దేశ విచ్ఛిన్నకర శక్తుల పట్ల ఆకర్షితులై దేశ ప్రతిష్టకు భంగం కలిగించవద్దని..యువత మత్తు పానీయాలకు అలవాటై అసాంఘిక కార్యక్రమాలకు, సంఘ విద్రోహ చర్యలకు పూనుకోకుండా ఉండేందుకు నిరంతరం ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం వచ్చేలా ఎస్సై జాడీ శ్రీధర్ మండలంలోని యువతను జాగృతం ఆదర్శనీయమని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఆయన సేవలను కొనియాడుతున్నారు.



## తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ చేపట్టిన బచ్చలి మహిపాల్ సర్పంచ్ మాత్ పల్లీ

వార్త మిర్రర్,27 సెప్టెంబర్ , సిద్దిపేట జిల్లా కొండపాక మాత్ పల్లి : తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతుంది అని మాత్ పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్ తెలిపారు. బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్త,వి వో లీడర్లు,మహిళలు పాల్గొన్నారు.



## బీఎస్పీ పార్టీ అధ్వర్యంలో కొండ లక్మాన్ బాపూజీ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా , తెలకపల్లి వార్త మిర్రర్ : తెల్కపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో తెల్కపల్లి మండల బీఎస్పీ కన్వీనర్ రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన నిజమైన ఉద్యమకారుని జయంతి చేసుకోవడం ఆనందదాయకమన్నారు,ముఖ్యంగా 1952 లో ఆసిఫాబాద్,1957లో చిన్నకొండూర్ (ప్రస్తుత మునుగోడు) నుండి ఎమ్మెల్యేగా గెలిచి,తిరిగి 1967లో భువనగిరి నుండి గెలిచి 1969లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీనామా చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు,కానీ నేటి ప్రభుత్వం తెలంగాణ కోసం పోరాడిన నిజమైన,అమ్ముడుపోని నాయకులను,బహుజనులను పట్టించుకోవడం లేదని, అంతేకాకుండా రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలకు విరుద్దంగా పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రాజేష్, శివ, మహేష్,వెంకటయ్య,వంశీ,లక్ష్మణ్,భాను,ఈశ్వర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుకలు మీర్పేట్ లో

హస్తినాపురం సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : మీర్పేట్ మున్సిపాలిటీ జిల్లెలగూడ లోని లలిత నగర్ చౌరస్తాలో మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మధు ఆధ్వర్యంలో ఆచార కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మీర్పేట్ ఫ్లోర్ లీడర్ కేసర్ గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ యాదగిరి యాదవ్ బిజెపి కార్పొరేటర్లు బిక్షపతి చారి భీమ్ రాజ్ చెల్లంపల్లి రాజశేఖర్ కాశీరామ్ యాదవ్ విక్కీ సాగర్ గాజుల శ్రీహరి సుధాకర్ నేత శ్రవణ్ నేత శీను నాయక్ మల్లికార్జున్ ఆవుల సత్తయ్య సాయి తదితరులు పాల్గొన్నారు




## జిల్లా ఆస్పత్రిలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదిన పరిష్కారం చేయాలి

### మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్

యాదాద్రి వార్త మిర్రర్ : నల్లగొండలో రమణ ముదిరాజ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొన్నటికి మొన్న రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గర్భిణీ ఉదంతం మరవకముందే నల్లగొండ పట్టణంలోని అర్జాలబావి ప్రాంతంలో నివాసముండే చింతకాయల సరితా ప్రసవం కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నాలుగురోజుల క్రితం జాయిన్ చేయగా పండంటి మగబిడ్డ పూర్తి ఆరోగ్యంతో 3 కిలోల బరువుతో మగ బిడ్డ జననం కాగా నిన్న రాత్రి జ్వరంతో బాధపడి తెల్లారి5 గంటల ప్రాంతంలో చనిపోయాడంటూ హాస్పిటల్ వారు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందని తల్లి తండ్రులు చెప్పినట్లుగా డ్యూటీ సిబ్బంది నిర్లక్ష్యం, కనపడుతొందని కావున జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నల్లగొండ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా ఎంక్వయిరి చేపించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని బాధ్యుల మీద చర్యలు తీసుకోని కడుపుకోతకు గురైన తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దవాఖాన విధుల్లో ఉండే సిబ్బంది కాలక్షేపం చేసే ఫోన్స్ నిషేధించాలని డిమాండ్ చేశారు రమణ జిల్లా ఆసుపత్రిలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేయాలని రెండు రోజులకోసారి కలెక్టర్ విజిట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్, చనిపోయిన బాబు తల్లి చింతకాయల సరిత, తండ్రి సురేష్ కొత్రా వెంకటేశ్వర్లు, నరేందర్, కట్ల శ్రీను, వెంకన్న, విజయ్ కుమార్,లక్ష్మమ్మ, తిరుపతమ్మ, సుధా, సంధ్యారాణి, యాదమ్మ పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ గాంధీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుకల్లో పాల్గొన్న రామ్మోహన్‌గౌడ్

హస్తినాపురం సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్లోని నందనవనం కాలనీలో భావన ఋషి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107 వ జయంతి వేడుకలు తెరాస ఎల్బీనగర్ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నందనవనం కాలనీ భావన ఋషి పద్మశాలి సంఘం అద్యక్షులు సంఘశెట్టి . ధనుంజయ్య, ఉపాధ్యక్షులు ఎస్.సంతోష్, కార్యదర్శి వి.కృష్ణ జాయింట్ కార్యదర్శి ఎర్ర మాల చిరంజీవి కోశాధికారి సంగిశెట్టి భవాని, జువ్వగాని రాజు గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,రాంపల్లి నరసింహ, మద్దులేటి , అనిత, సాయి యాదవ్,ఆర్టీసీ కృష్ణ, రెడ్డిమాల పెద్ద కృష్ణ , విష్ణు గౌడ్, మల్లేష్ గౌడ్, కాంతమ్మ , రేణుక , ఆదిలక్ష్మి, విష్ణు, పర్వతాలు , శ్రీశైలం,అరుణ్ , జనార్ధన్ ,అజార్, శ్రీనునాయక్, దయ్యాల వెంకటేష్ ,ఆనంద్ నరేష్ , శ్రీకాంత్ గౌడ్, బలరాం నాయక్ సంచి విష్ణు తదితరులు పాల్గొన్నారు




## దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన గౌరవ మంత్రి వర్యులు జగదీష్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : ఉద్యమాలకు . దివంగత మాజీమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 107 వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి మంత్రి జగదీష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 1941 లో జాతిపిత మహాత్మాగాంధీని కలసిన ప్రేరణ తో 1942 లో జరిగిన క్విట్ ఇండియా మూమెంట్ మొదలు కొని నిన్నటి వేరు తెలంగాణా ఉద్యమం వరకు ఆయన పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా 1947 నుండి 1948 వరకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణా సాయుధ పోరులో ఆయన పాత్ర అనిర్వచనియమైనదన్నారు. 1952 లో ముల్కి నిబంధనలను వ్యతిరేకిస్తూ సాగిన ఉద్యమం తో పాటు 1969 లో మొదలైన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తొలి ఉద్యమం నుండి మొదలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణా ఉద్యమం వరకు ఆయన పాత్ర ఆమోఘమైనదన్నారు. అటువంటి మహానేత గురించి ఒక్కటే మాటలో చెప్పాలి అంటే ఉద్యమాలకు దిక్సూచి అని చచెప్పుకొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర (చౌటుప్పల్) మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు

## జిల్లా ఆస్పత్రిలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదిన పరిష్కారం చేయాలి

### మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్

యాదాద్రి వార్త మిర్రర్ : నల్లగొండలో రమణ ముదిరాజ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొన్నటికి మొన్న రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గర్భిణీ ఉదంతం మరవకముందే నల్లగొండ పట్టణంలోని అర్జాలబావి ప్రాంతంలో నివాసముండే చింతకాయల సరితా ప్రసవం కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నాలుగురోజుల క్రితం జాయిన్ చేయగా పండంటి మగబిడ్డ పూర్తి ఆరోగ్యంతో 3 కిలోల బరువుతో మగ బిడ్డ జననం కాగా నిన్న రాత్రి జ్వరంతో బాధపడి తెల్లారి5 గంటల ప్రాంతంలో చనిపోయాడంటూ హాస్పిటల్ వారు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందని తల్లి తండ్రులు చెప్పినట్లుగా డ్యూటీ సిబ్బంది నిర్లక్ష్యం, కనపడుతొందని కావున జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నల్లగొండ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా ఎంక్వయిరి చేపించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని బాధ్యుల మీద చర్యలు తీసుకోని కడుపుకోతకు గురైన తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దవాఖాన విధుల్లో ఉండే సిబ్బంది కాలక్షేపం చేసే ఫోన్స్ నిషేధించాలని డిమాండ్ చేశారు రమణ జిల్లా ఆసుపత్రిలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేయాలని రెండు రోజులకోసారి కలెక్టర్ విజిట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్, చనిపోయిన బాబు తల్లి చింతకాయల సరిత, తండ్రి సురేష్ కొత్రా వెంకటేశ్వర్లు, నరేందర్, కట్ల శ్రీను, వెంకన్న, విజయ్ కుమార్,లక్ష్మమ్మ, తిరుపతమ్మ, సుధా, సంధ్యారాణి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు

## దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : ఉద్యమాలకు . దివంగత మాజీమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 107 వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి మంత్రి జగదీష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 1941 లో జాతిపిత మహాత్మాగాంధీని కలసిన ప్రేరణ తో 1942 లో జరిగిన క్విట్ ఇండియా మూమెంట్ మొదలు కొని నిన్నటి వేరు తెలంగాణా ఉద్యమం వరకు ఆయన పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా 1947 నుండి 1948 వరకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణా సాయుధ పోరులో ఆయన పాత్ర అనిర్వచనియమైనదన్నారు. 1952 లో ముల్కి నిబంధనలను వ్యతిరేకిస్తూ సాగిన ఉద్యమం తో పాటు 1969 లో మొదలైన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తొలి ఉద్యమం నుండి మొదలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణా ఉద్యమం వరకు ఆయన పాత్ర ఆమోఘమైనదన్నారు. అటువంటి మహానేత గురించి ఒక్కటే మాటలో చెప్పాలి అంటే ఉద్యమాలకు దిక్సూచి అని చచెప్పుకొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర (చౌటుప్పల్) మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ ప్రేరణతో మూడు తరాల ఉద్యమ నాయకుడు మన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సాధనకు 1969లో తొలి ఉద్యమం చేసి మళ్లీ ఉద్యమం కూడా 96 సంవత్సరాల వయస్సులో సైతం పట్టించుకోకుండా నవ యువకుడిలా ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు పద్మశాలి సంఘం నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు






## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన మేడ్చల్ జిల్లా సూపరింటెండెంట్ మరియు నూతన గండిమైసమ్మ దుండిగల్ మండల తహసీల్దార్ పి. పద్మప్రియ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 దుండిగల్: మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గండిమైసమ్మ–దుండిగల్ మండల తహసీల్దార్ గా పని చేసి జిల్లా సూపరింటెండెంట్ గా వెళ్లిన భూపాల్, గండిమైసమ్మ– దుండిగల్ మండల తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న పి. పద్మప్రియ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఈ సందర్భంగా సూపర్డెంట్ తహసీల్దార్ లకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్న పత్రికలను విస్మరించడం సరైంది కాదు: టీయూడబ్ల్యూజే నేత విరాహత్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 27 కుత్బుల్లాపూర్ : ఎన్నో ఆశలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెగించి కొట్లాడిన చిన్న, మధ్యతరగతి పత్రికల ప్రచురణకర్తలను విస్మరించడం సరైంది కాదని, వారికి న్యాయం జరిగేంతవరకు తాము అండగా నిలిచి పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ అన్నారు. సోమవారం నాడు లోవర్ ట్యాంక్ బండ్ లోని టీయూడబ్ల్యూజే కేంద్ర కార్యాలయంలో తెలంగాణ చిన్న, మధ్యతరగతి మరియు మేగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఉప ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి ఆజం ఖాన్ తో పాటు పలు పత్రికల సంపాదకులు టీయూడబ్ల్యూజేలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విరాహత్ అలీ పాల్గొని మాట్లాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో తమ సంఘం చిన్న పత్రికలకు పక్షపాతిగా నిలబడి పోరాడుతుందన్నారు. ప్రభుత్వం నియమించే అక్రెడిటేషన్ కమిటీల్లో చిన్న పత్రికలకు ప్రాతినిధ్యం దక్కడం తమ సంఘం ఘనతేనని విరాహత్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావంతో తమ కష్టాలకు మోక్షం లభిస్తుందని ఆశించిన చిన్న, మధ్యతరగతి పత్రికలను ప్రభుత్వం నిరుత్సాహపరిచే వైఖరికి స్వస్తి పలికి న్యాయమైన వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అప్ గ్రెడేషన్ జీఓతో పాటు చిన్న పత్రికలకు రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ తీర్మానం ప్రకారం వెంటనే అదనంగా అక్రెడిటేషన్లు మంజూరీ చేయాలని విరాహత్ డిమాండ్ చేశారు. తెలంగాణ చిన్న, మధ్యతరతి పత్రికలు మరియ మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణలు మాట్లాడుతూ పోరాట పటిమ కలిగివున్న ఐజేయూ, టీయుడబ్ల్యుజె సంఘాల గొడుగు క్రింద న్యాయం జరుగుతుందనే విశ్వాసంతోనే తాము వాటికి అనుబంధంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. త్వరలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో టీయుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి ఏ.రాజేష్, హెచ్.యు.జె కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ పాల్గొన్నారు.





## ఆశా వర్కర్లకు చీరలను పంపిణీ చేసిన ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పీఏ పల్లి సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : ఆశా వర్కర్ల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రతి పీహెచ్సీ పరిధిలో ఆశా వర్కర్లు తమ కర్తవ్యాన్ని చాలా గొప్పగా నిర్వహిస్తారని పీఏ పల్లి మండల ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి అన్నారు. పీఏ పల్లి మండలం గుడిపల్లి స్థానిక పీహెచ్సీ లో 17 మంది ఆశా వర్కర్లకు పీహెచ్సీ సీనియర్ డాక్టర్ ప్రియాంక రెడ్డి ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు విధి నిర్వహణలో తమ పని తాము చేయడం చాలా గొప్ప విషయం అని ఆమె తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఏ సమయాల్లో ఉన్న అందుబాటులో ఉండే ఒకే వ్యక్తి ఆశ వర్కర్ ఆమె అన్నారు... ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీటీసీ అర్వపల్లి సరిత నరసింహ, శీలం శేఖర్ రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ సభ్యులు ఎర్ర యాదగిరి, రైతు సమన్వయ కమిటీ సభ్యులు బోయ సుధాకర్ రెడ్డి, ప్రతాప్, గోవింద్, పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన డాక్టర్ రవినాయక్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ డాక్టర్ రవి నాయక్ మంగళవారం నాడు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు మాజీ టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.. అనంతరం దేవరకొండ నియోజకవర్గ భవిష్యత్తు రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వారితోపాటు కిషన్ నాయక్, హన్మ నాయక్ తదితరులు ఉన్నారు.

## వికలాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజా ప్రతినిధికి అన్నారం గ్రామంలో అవమానం

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 27,(వార్త మిర్రర్ న్యూస్ ప్రతినిధి),నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలం పరిధిలోని అన్నారం గ్రామపంచాయతీలో వికలాంగుడైన ప్రజాప్రతినిధి దార్ల శ్రీనివాసుకు అవమానం జరిగింది. దార్ల శ్రీనివాసులు ఎన్.పిఆర్.డి. వికలాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ మెంబర్ గా పని చేస్తున్నారు. అన్నారం గ్రామంలో నాలుగవ వార్డు మెంబర్ గా పనిచేస్తున్నారు. శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం, అన్నారం గ్రామంలో మంగళవారం కొత్త ఆసరా పెన్షన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళిన శ్రీనువాసులును గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్ వేదిక పైకి ఆహ్వానించలేదు. మాట్లాడడానికి ప్రయత్నించిన అవకాశం ఇవ్వలేదు. కార్యక్రమం చివరిలో గ్రూప్ ఫోటో దిగే సమయంలో బలవంతంగా ఆయనను తీసుకువెళ్లి ఫోటో తీసుకున్నారు. వార్డు సభ్యుడినైన తనకు కార్డులు పంచే అవకాశం ఇవ్వలేదని, మాట్లాడే అవకాశం కల్పించలేదని శ్రీనివాసులు వాపోయారు. సర్పంచ్, గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. వికలాంగులను అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## దళిత బందు లబ్ధిదారునికి కారు అందజేసిన: ఎమ్మెల్యే గండ్ర

గణపురం : వార్త మిర్రర్ : చెల్పూర్ గ్రామానికి చెందిన మానేటి బాబుకి దళిత బంధు పథకం ద్వారా మంజూరు అయినా కారును కొబ్బరికాయ కొట్టి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. మానేటీ బాబు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గండా వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, జీవితాంతం ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు హలో సాని లక్ష్మీనరసింహారావు గణపురం పిఎస్సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు చెన్నూరి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలో కుచేర్కల్ గ్రామంలో జక్క మల్లమ్మ ఆకస్మతుగా మరణించారు. వారి మృతికి సంతాపం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం తెలియజేసి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని సి ఎల్ ఆర్ యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్, వార్డ్ మెంబెర్స్ , రాములు,శివలింగం,బోయ రాజు, రాజు గౌడ్, TRS పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, శ్రీశైలం, వేణు గౌడ్, కృష్ణయ్య , బాలకిషన్,శ్రీశైలం,నందిగామ పాండు, శ్రీను,శ్రీహరి, బాలరాజు, అభిజ్ఞాన్ గౌడ్, CLR యువసేన సభ్యుల, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ చీర సారే అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### ప్రతి పండుగలో ప్రభుత్వ భాగస్వామ్యం

### తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం:::

### కోటి మంది ఆడ పడుచులకు 350 కోట్లతో బతుకమ్మ కానుకగా చీరల పంపిణీ :ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చందంపేట సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : ఆసరా పెన్షన్ పథకం ద్వారా వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం చందంపేట మండల ఎంపీడీఓ కార్యాలయంలో 10500మందికి బతుకమ్మ చీరలను,ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... నిరుపేదల జీవితాలకు భరోసా ఇస్తున్న ఆసరా పింఛన్లని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కండ్లల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల సంఖ్య అరకోటికి చేరిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పెన్షన్లు ఇస్తున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇస్తామని స్పష్టం చేశారు. వృద్ధాప్య పెన్షన్ వయస్సును 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగని, ఆడబిడ్డలకు కానుక అందించడంతోపాటు చేనేత కార్మికులకు ఉపాధి చూపాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీకి సంకల్పం ఇచ్చారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకంతో నిరుపేద మహిళలు సైతం బతుకమ్మ పండుగకు కొత్త చీరలు కట్టుకొని మురిసిపోతున్నారని అన్నారు. పూలనే దేవతగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో తప్ప ప్రపంచంలో మరెక్కడ లేదని ఆయన అన్నారు. బతుకమ్మ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ పండుగకు సారేగా చీరను కానుకగా అందిస్తూ గొప్ప లౌకిక వాదిగా పేరుగాంచారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,స్థానిక సర్పంచ్ గొసుల కవితఅనంతగిరి,ముత్యాల సర్వయ్య,యసాని రాజవర్ధన్ రెడ్డి,కేతవత్ శంకర్ నాయల్, కొండల్ రెడ్డి, నాగిళ్ళ మహేష్,అర్జున్ సింగ్,ఎంపీడీఓ రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక

**బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో వెలుగులు :::**

**ఈ బతుకమ్మ చీరలకు రూ. 339.73 కోట్ల ఖర్చు**

**బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్**



నేరేడు గొమ్ము సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : శాంతి సామరస్యానికి,పరమత సహనానికి మహిళలు అందరూ కలిసి జరుపుకునే బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఉండాలనే ఉద్దేశ్యతోనే ముఖ్యమంత్రి కేసీఆర్, ఆడపడుచులకు చీరల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం నేరడుగొమ్ము మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇస్తున్న దసరా కానుక చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపడం జరిగింది అని ఆయన అన్నారు. బతుకమ్మ కానుక చరిత్రాత్మకం అని ఆయన అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన తెలిపారు. మనదైన సంస్కృతి , ప్రకృతి ని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ జాతికి మాత్రమే సొంతం అని ఆయన అన్నారు. పాలనలోనే మహిళలకు సముచిత గౌరవం దక్కిందని అన్నారు. వారి అభ్యున్నతికి దేశం లో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యమిస్తున్నదని ఆయన చెప్పారు. 2014 కు ముందు గతం లో పాలించిన పాలకులు ఏ మత సంప్రదాయాలను, సంస్కృతుల ను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన హెద్దేవా చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమని ఆయన అభివర్ణించారు. 2014 కు ముందు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు లేవన్న ప్రజల ను ప్రేమించే ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాకే ఈ పథకాలు వచ్చాయన్న విషయాన్ని గమనించాలి అని కోరారు.. ప్రజల పై ప్రేమ ఉన్నప్పుడే అటువంటి పథకాలు వస్తాయన్న మంత్రి మోడీ సొంత రాష్ట్రం లో ప్రజలు తెలంగాణ తరహా పథకాల కోసం డిమాండ్ చేస్తున్నారన్నారు..ఆ కారణం తోనే టిఆర్ఎస్ ప్రభుత్వం పై మోడీ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పూనుకుంటుందని ఆయన ఆరోపించారు. ఈ బతుకమ్మ చీరలకు రూ. 339.73 కోట్ల ఖర్చు చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు, పిఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గోపాల్ రెడ్డి,స్థానిక సర్పంచ్ పల్స బలమణివెంకటయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మ రాములు,వాంకునవత్ బిక్కు,కో- ఆప్షన్ సభ్యులు పాషా, వాడిత్య బాలు,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,బషీర్,ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మి, రమేష్,బావోజి,శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శనీయం

### కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చందంపేట సెప్టెంబర్ 27 వార్త మిర్రర్: తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. మంగళవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాని పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని, నిస్వార్థ సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని వివరించారు. సబ్బం డ వర్ణాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యరూపం ఇస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,స్థానిక సర్పంచ్ గొసుల కవితఅనంతగిరి,ముత్యాల సర్వయ్య, యసాని రాజవర్ధన్ రెడ్డి,కేతవత్ శంకర్ నాయల్, కొండల్ రెడ్డి,నగిళ్ళ మహేష్,అర్జున్ సింగ్, మహాలక్ష్మయ్య, ఎంపీడీఓ రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే నిజమైన దేశభక్తి

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్




దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : షహీద్ భగత్ సింగ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో(బాలికల)భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మలపాటి శంకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ కలలు కన్న నిజమైన స్వాతంత్రం పొందాలంటే నేటి యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని అన్నారు.. ప్రగతిశీల అభ్యుదయ భావాలకు వ్యతిరేకమైనటువంటి పరిపాల నిర్వహిస్తున్న బిజెపి పాఠ్యాంశాల్లో మతోన్మాదాన్ని మూఢత్వాన్ని పెంచే విధంగా విద్యా విధానాన్ని అవలంబిస్తుందని బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంభం ముద్దాడిన భగత్ సింగ్ జీవిత విశేషాలను కర్ణాటక ప్రభుత్వం పాఠ్యాంశం నుంచి తొలగించి మూఢవిశ్వాసాలు పెంచే విధంగా స్వాతంత్ర పోరాటంలో ఏ రోజు పాలుపంచుకొని లి"సావర్కర్ అండమాన్ జైలు నుంచి బుల్బుల్ పక్షి రెక్కల పై వచ్చి పోరాటం చేసి మళ్లీ జైలుకు వెళ్ళినట్టుగా

# బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా గోపి లింగస్వామి

### నియామక పత్రాన్ని అందజేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్. వార్త మిర్రర్ : బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన గోపి లింగస్వామిని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపీ లింగస్వామీ మాట్లాడుతూ బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన జిల్లా అధ్యక్షులు వరికుప్పల మధు , మునుగోడు బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ , బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కృష్ణ చైతన్య , ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.





## లక్కవరంలో బతుకమ్మ చీరలు పంపిణీ

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27, వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పరిధిలో లక్కవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ , సర్పంచ్ గుండెపంగు సౌజన్య నరేష్ ,పంచాయతి కార్యదర్శి నర్రా కపిల్ , ఎంపీటీసీ రాణపంగు కాషామ్మా సర్వయ్య , వార్డ్ సభ్యులు మంగమ్మ , డీలర్ శ్రీను, ఈవో ఏ సునీత, నవమని, గ్రామ పెద్దలు మరియు గ్రామ మహిళలు పాల్గొనడం జరిగింది.



## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాధించాలి: ఎంపీపీ

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27, వార్త మిర్రర్ ప్రతినిధి : కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశాలు సాధించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు కోరారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలోకొండా లక్ష్మణ్ భాపూజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో పాటుపడ్డాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి శాంతకుమారి , ఎంపీ ఓ షేక్ మౌలానా ఏ.ఈ, పి ఆర్ హెచ్ సాయిరాం , లక్కవరం ఎంపీటీసీ రణపంగు కాశమ్మ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం: వంగూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షులు

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : మాదాపూర్ గ్రామంలో భగత్ సింగ్ 115 వ జయంతిని యూఎస్ పి ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వివిఆర్ వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు ఉక్కు పిడికిలి బిగించి 23 ఏండ్ల వయస్సులోనే దేశం కోసం ఉరికంబాన్నీ ముద్దాడిన కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎస్ పి ఐ జిల్లా ఉపాధ్యక్షులు విఆర్ కృష్ణ డివిజన్ నాయకులు బుర్రి మహేష్ బుర్రి రాకేష్ పీఏ పల్లి మండల నాయకులు చాట్ల శివకుమార్,వంగూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.




## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శం

### సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : పీడిత ప్రజల పక్షపాతి,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయమని.. సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి వెంకటేశ్వర్లు గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాధన కోసం ఉద్యమకారుడిగా, న్యాయవాదిగా, ప్రజాస్వామికవాదిగా, ఆయన జీవితం రేపటి తరానికి ఆదర్శమని అన్నారు, ఈ కార్యక్రమంలో కమలాపురం విజేందర్, ప్రసాద్, నబి, రాజు, సతీష్, మాదారపు రాజయ్య గౌడ్, రాజు, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/ వేల రూపాయలు ఆర్థిక సాయం.

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 27 : కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామ పంచాయితికి చెందిన మాదవపూర్ చామంతి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే ఎక్వాయి పల్లి చేరుకొని చామంతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చామంతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జరుకుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా చామంతి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వీరయ్య మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ ఎంపిటిసి రాములు నాయకులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : అన్ని అర్హతలూ ఉన్న మిర్యాలగూడ ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని మంగళవారం హైదరాబాదులోని అరణ్య భవన్ లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి అడవిదేవులపల్లి మండల యువజన అధ్యక్షుడు కుర్ర అశోక్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. అశోక్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక జిల్లాలో ఏర్పాటు దిశలో కొందరి స్వార్థ రాజకీయాల కారణంగా మిర్యాలగూడ ప్రాంతం సూర్యాపేట జిల్లాలో కలపాలన్న ప్రతిపాదనలు తీసుకోవచ్చు మిర్యాలగూడ ప్రాంత ప్రజలను అయోమయానికి గురి చేశారని, కానీ నేడు ఎటువంటి అర్హతలు నియోజకవర్గాలు జిల్లాలుగా కొనసాగుతున్నాయని, ఎంతో అభివృద్ధి చెందిన మిర్యాలగూడ ను జిల్లాగా ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఇప్పటికైనా పార్టీలు ,జెండాలు, రాజకీయాలు పక్కనబెట్టి ప్రత్యేక జిల్లానే ప్రధాన ఎజెండాగా ప్రజలతో కలిసి ఉద్యమించాలని అన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 27, వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ బిసి సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షు తన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107 వ జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షుడు బొడ్డుగోవిందరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత స్వాతంత్ర సమరయోధుడు ఎన్నో పదవులు చేపట్టిన మహా ఉన్నతమైన వ్యక్తి తెలంగాణ కోసం పదవులనే కాదని తొలి ఉద్యమకారుడుగా పేరుగాంచిన మహనీయుడు చేనేత రంగం అభివృద్ధికి పోరాటం చేసి ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ హుజూర్ నగర్ బీసీ సంక్షేమ సంఘం టౌన్ ప్రధాన కార్యదర్శి చేపూరినరసింహాచారి గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వరరావు లీగల్ అడ్వైజర్ ఉదారియాదగిరి హుజూర్ నగర్ బీసీ సంక్షేమ సంఘం టౌన్, మండల మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప గుమ్మడవెల్లి అనిత డి కొండ వెంకటేశ్వర్లు నామని చంద్రశేఖర్ ముషం వెంకటేశ్వరావు కర్నే శ్రీనివాస్ కర్నే కృష్ణ కొరివి వీరయ్య తండువీరయ్య జక్కుల వెంకటేశ్వర్లు కర్నే వెంకన్న అమరయ్య వట్టికూటి శ్రీనివాస్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



పరకాల : వార్త మిర్రర్ : భారతజాతి ముద్దుబిడ్డ, దాస్య శృంఖలాలను తెంచిన పోరటయోధుడు, స్వతంత్ర భారతావనికోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు, రగిలే నిప్పుకణిక, చైతన్య దీపిక,స్వర్గీయ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని పరకాల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం భగత్ సింగ్ జయంతిని తెరాస పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సంధర్భంగా మడికొండ శీను మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొచ్చు వినయ్, ఏఎంసి ఛైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పిఏసీఎస్ మదారం ఛైర్మన్లు నల్లెళ్ళ లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు నల్లెళ్ళ జ్యోతీ అనిల్, అడపా రాము, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజినీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి, ఏకు రాజు, తెరాస పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు శ్రీశైలం గౌడ్, తెరాస పట్టణ మహిళా అధ్యక్షురాలు గంటా కళావతి, పంచగిరి శ్రీనివాస్, బొచ్చు వెంకటేశ్, మొలుగురి శ్రీనివాస్, నక్క చిరంజీవి, ఇంగిలి విరేశ్ రావు, మునిగంటి విష్ణు, బొచ్చు జెపి, రాజా రమేష్, ఏరుకొండ అవినాష్, బండి వెంకటేష్, బోట్ల నరేశ్, పోషనపెల్లి నాగరాజు, పోచారం ఆకాష్, బొచ్చు కొమురయ్య, చేరిపెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి




దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : స్థానిక పల్లా పర్వత రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగిన మంగళవారం నాడు దేవరకొండ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ...అక్టోబర్ 14 నుంచి 18 వరకు విజయవాడలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అక్టోబర్ 14న జరిగే భారీ ప్రజా ప్రదర్శన,భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశంలో ప్రజా, కార్మిక వ్యతిరేక మితవాద, ఫాసిస్టు, మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో నరేంద్రమోడీ అధికారం చేపట్టాక ప్రజాకంటక విధానాలు నిర్ద్వందంగా అమలు చేస్తున్నారు. ప్రజాస్వామిక " హక్కులను కాలరాస్తున్నారని. మతోన్మాదం పెచ్చరిల్లుతోందని. సరళీకరణ, ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతున్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. నోట్ల రద్దు, జిఎస్టి, బ్యాంకుల విలీనీకరణ, అగ్నిపథ్ వంటి అనాలోచిత చెత్త విధానాలతో జనజీవనం అస్తవ్యస్థమైందని. పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంటనూనెలు, నిత్యావసర వస్తువుల ధరలు, రైల్వే, బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయి. మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిన మోడీ. సర్కార్ చారిత్రాత్మక రైతాంగ ఉద్యమంతో వెనక్కు తగ్గి రైతులకు క్షమాపణలు చెప్పి అభాసుపాలైంది. గడచిన 8 సంవత్సరాలునుండి మైనారిటీలు, దళితులు, మహిళలు, అణగారిన వర్గాలపై దాడులు, అఘాయిత్యాలు పెచ్చుమీరడంతో వారంతా అభద్రతా భావానికి గురవుతున్నారు. రోజురోజుకూ మానవ హక్కులు హరించబడుతున్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛకు తూట్లుపడుతున్నాయి. డాలర్తో రూపాయి మారకం విలువ రూ.80 పైకి చేర్చిన అసమర్థ ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం అపకీర్తికెక్కింది.ఈ నేపథ్యంలో ప్రజా హక్కులు, ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యాంగ వ్యవస్థ పరిరక్షణకై వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాన్ని ఐక్యపర్చి, బలోపేతం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ఆ దిశగా భారత కమ్యూనిస్టు పార్టీ అడుగులు వేస్తోంది. గతంలో కేరళలో జరిగిన సిపిఐ 23వ జాతీయ మహాసభల అనంతరం ప్రస్తుత కాలం వరకు జరిగిన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాలను విజయవాడలో జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభల్లో సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనుందని వారు తెలిపారు. ఈ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు పందుల యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,మండల కార్యవర్గ సభ్యులు జక్కా మాధవరెడ్డి, జూలూరి వెంకట్రాములు,గంగిడి రాంరెడ్డి ,వలమల్ల ఆంజనేయులు,ఎండి వహబ్, ఎండి మైనుద్దీన్,కౌన్సిల్ సభ్యులు నీలా వెంకటయ్య, సంకేపల్లి మోహన్ రెడ్డి, తోటపల్లి నగేష్ ,ఏశామోని మల్లేష్ ,అలమోని మల్లయ్య , లింగంపల్లి వెంకటయ్య గంగలి పుల్లయ్య ,జూలూరు జ్యోతిబస్, కందుకూరి శ్రీను ,పర్వతం శ్రీను తదితరులు ఉన్నారు..



## గెలుపు,ఓటములు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి

### టీపిసిసి మెంబర్ డాక్టర్ రవి నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్తా మిర్రర్ : 8th జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2022-23 వికారాబాద్ లో జరిగిన కార్యమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ సీనియర్ నాయకులు,టీపిసిసి సభ్యులు డాక్టర్ రవి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా పిల్లలకు మానసికంగా, శారీరకంగా ఎంతో దోహదపడుతుంది అని అన్నారు. గెలుపు,ఓటములు జీవితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల, ప్రిన్సిపాల్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపల్స్,ఆర్ సి ఓ లు,ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు...



## పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఖిల్లాను పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తా : దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ : పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... .ప్రభుత్వం పర్యాటక కేంద్రాలను ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు.దేవరకొండ ఖిల్లాను పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ప్రభుత్వం నుంచి ఖిల్లాను పర్యటన కేంద్రంగా ఏర్పాటుకు కావలిసిన నిధులు మంజూరు చేహించి రాష్ట్రంలో నెంబర్ వన్ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఖిల్లాలో పార్కు ఏర్పాటుకు రూ.5కోట్లు మంజూరు కావడం జరిగింది అని ,ఖిల్లా ఆవరణలో 7ఎకరాల్లో పార్కు పనులు జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేయడం జరిగింది అని, రూ. కోటితో సీసీ రోడ్డు నిర్మాణం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యన్.వి.టి,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముత్యాల సర్వయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,చిత్రం ప్రదీప్,రాజుకుమార్, సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038